# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్


# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 17-08-2021**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-08-17 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2021-08-18 | 2021-08-19 | 2021-08-20 | 2021-08-21 | 2021-08-22 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 26.0 | 11.0 | 7.0 | 20.0 | 26.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 34.5 | 35.6 | 32.6 | 34.2 | 32.0 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 25.1 | 26.7 | 26.0 | 25.6 | 24.9 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 89 | 80 | 81 | 81 | 80 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 41 | 38 | 39 | 38 | 58 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 5.0 | 8.0 | 9.0 | 7.0 | 8.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 270 | 270 | 230 | 270 | 270 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 8 | 8 | 8 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ వర్ష సూచన ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 33-36 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 25-26 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

రైతులు ఆగష్టు మాసంలో ప్రత్యామ్నాయ పంటలను విత్తుకోవాలి. దీనికి గాను కంది, ఆముదము, సజ్జ, కొర్ర, అనప, అలసంద గోరుచిక్కుడు వంటి పంటలను విత్తనశుద్ధి చేసి నేలలో తేమ ఉన్నట్లయితే విత్తుకోవాలి

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుతం వేరుశనగలో పచ్చ దీపపు పురుగులు ఆశించి నష్ట పరచవచ్చును. నివారణగా ఇమిడక్లోప్రిడ్ 0.3 మి.లీ./లీ. నీటికి చొప్పున పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | ప్రస్తుతం వరి పంటలో ఆకుముడుత ఆశించే అవకాశం ఉన్నందున నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. లీటరు నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| వేరుశనగ | • ప్రస్తుతం తేమ ఉన్నచోట్ల పూత దశలో ఉన్న వేరుశనగ పంటలో అంతరకృషి చేపట్టి ఎకరాకు 200 కిలోల చొ.న. జిప్సం యొక్క వరుసల మధ్య చాళ్లలో వేసుకోవాలి. • ప్రస్తుత వాతావరణం వేరుశనగలో ముందుగా ఆశించు ఆకు మచ్చ తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా హెక్సాకోనజోల్ 2 మి. లీ./లీ. పంట తడిచేల పిచికారి చెయ్యాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| మైజ్ | • ప్రస్తుతం జొన్న మరియు మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించే అవకాశం ఉన్నందున ఫిరమోన్ ఎరలు ఎకరాకు 10 చొప్పున అమర్చుకొని బుట్టకు 10 పురుగులు కనిపించిన వెంటనే నివారణగా • బాల్య దశలో ఉన్న మొక్కలపై మొదటి మరియు రెండవ దశ లార్వాల నివారణగా వేప నూనె 5 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. • మూడవ మరియు నాల్గవ దశ లార్వాల నివారణగా థయోడికార్బ్ 2 గ్రా./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| బొప్పాయి | • జామ మరియు బొప్పాయిలో పండు ఈగ ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా మిథైల్ యుజనాల్ ఎరలు ఎకరాకు 8 చొ.న తోటలలో అమర్చుకొని పురుగును నియంత్రించుకోవాలి. • పండు ఈగతో పాడయి రాలిపోయిన కాయలను పోగు చేసి చెత్తతో కాల్చివేయాలి. జామ పండ్ల గుజ్జును పళ్ళెంలో వేసి, ఈగలకు ఎరలుగా పెట్టాలి. పళ్ళెంలో కొద్దిగా క్రిమి సంహారక మందును కూడా గుజ్జుతో పాటు కలపాలి. |
| వంకాయలు | వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో పిండి నల్లి ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు మలాథియోన్ 2 మి.లీ./లీటరు + శాండోవిట్ 1 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | • ప్రస్తుత వాతావరణం టమోటలో సూది పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా స్పైనోసాడ్ 0.3 మీ. లి.(లేక) లార్విన్ 1 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుత వాతావరణం టమోటలో ఆకు మాడు తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా మాంకోజెబ్ 3 గ్రా. (లేక) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేక) ప్రొపికోనజోల్ 1 మి. లీ./ లీ. నీటికి కలిపి 15 రోజుల వ్యవధితో 3 లేక 4 సార్లు పిచికారి చెయ్యాలి. |